ప్రజాశక్తి
శుక్రవారం 12 మే 2023
5
అనంతపురం



15న ఉరవకొండ హరిజన హాస్టల్ ఎదుట ధర్నా

ఉరవకొండ : ఉరవకొండలోని గాంధీ హరిజన హాస్టల్ ఎదుట ఈనెల 15న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని గాంధీ హరిజన హాస్టల్ సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం పట్టణంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిజన హాస్టల్ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఉరవకొండతోపాటు వజ్రకరూరు, విడపనకల్లు మండలాల నుంచి భారీగా ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరిజన హాస్టల్ సంఘం సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం.ఎర్రిస్వామి, మాజీ సిడిపిఓ రామాంజనమ్మ, పాల్తూరు ఆనంద్‌రాజు, నింబగల్లు మీనుగ గోపాల్, లత్తవరం చంద్రశేఖర్, సర్పంచి జగదీష్, సుభాష్, నేరమెట్ల యల్లన్న, గోవిందు, వెంకటేశులు, రాజేష్, చీకులగురికి ఓబులేసు, ఉరవకొండ వరప్రసాద్, మధు, ప్రసాద్, కోనాపురం ఎర్రిస్వామి, ఆనంద్, శ్రీరాములు, తట్రకల్లు ఇజ్రాయిల్, పాల్తూరు గంగన్న, పెద్ద ముష్టూరు రామకృష్ణ, మోపిడి వన్నూరుస్వామి, రాంపురం ఎర్రిస్వామి పాల్గొన్నారు.

విత్తన రిజిస్ట్రేషన్లు మొదలు





రైతు వాటా ముందుగా చెల్లించాల్సిందే..

ఇప్పటికీ ఖరారవని కంది విత్తన ధర

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ సాగుకు సంబంధించి వేరుశనగ సబ్సిడీ విత్తన పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఆయా గ్రామాల పరిధిలోనే రైతుభరోసా కేంద్రాల్లో విత్తనం అవసరమైన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే రైతులు తమ వాటా డబ్బులు ముందుగానే రైతు భరోసా కేంద్రాల్లో జమ చేయాల్సి ఉంటుంది. గతంలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుకాక ముందు విత్తన పంపిణీ సమయంలో రైతులు వారి వాటా డబ్బులు చెల్లించి విత్తనం తీసుకునే వారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విత్తన పంపిణీ ప్రక్రియ మొత్తాన్నీ మార్చివేసింది. రైతుభరోసా కేంద్రాల్లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని తమ వాటా డబ్బులు ముందుగా చెల్లిస్తే గ్రామం పరిధిలోనే విత్తనాన్ని రైతులకు అందజేయడం జరుగుతోంది. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిన పంపిణీ చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రైతుభరోసా కేంద్రాల వారీగా డిమాండ్‌ను అంచనా వేసి కేటాయింపులను అధికారులు పూర్తి చేశారు. కె-6 , కదిరి లేపాక్షి 1812 రకం రెండు రకాలు పంపిణీ చేపట్టనున్నారు. కె-6 సేకరణ ధర కిలో రూ.93 కాగా సబ్సిడీ 40 శాతం ప్రభుత్వమిస్తోంది. దీని ప్రకారం కిలోకు రైతు రూ.55.80 చొప్పున తన వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక కదిరి, లేపాక్షి రకం సేకరణ ధర రూ.83 కాగా సబ్సిడీ 40 శాతం ప్రకారం రైతు తన వాటాగా కిలోకు రూ.49.80 చొప్పున ముందుగా రైతు భరోసా కేంద్రంలో చెల్లించాలి. 30 కిలోల బస్తా అర ఎకరంలోపు అయితే ఒకటి, అర ఎకరా నుంచి ఒక ఎకరా వరకు అయితే రెండు బస్తాలు, ఆపైన ఎంతున్నా మూడు బస్తాలు మాత్రమే గరిష్టంగా ఒక్కో రైతుకు ఇవ్వటం జరుగుతుంది. అనంతపురం జిల్లాకు సంబంధించి 78450 క్వింటాళ్ల విత్తనాన్ని కేటాయించారు. ఈ స్టాకును సేకరించే పనిని ఏపిసీడ్స్ చేపడుతోంది.

ఇప్పటి వరకు 300 క్వింటాళ్లు పొజిషన్

అనంతపురం జిల్లాలో ఇప్పటి వరకు 300 క్వింటాళ్లు మాత్రమే పొజిషనింగ్ ఉంది. అది కూడా నాలుగు రైతు భరోసా కేంద్రాల పరిధిలోనే స్టాకుంది. బ్రహ్మసముద్రం, రాప్తాడు మండలాల పరిధిలోని నాలుగు రైతుభరోసా కేంద్రాల్లో ఈ స్టాకుంది. తక్కిన చోట ఇంకా స్టాకు రావాల్సి ఉంది. ప్రభుత్వం గత వారంలోనే విత్తన సేకరణ, సబ్సిడీ ధరలను నిర్ధారించింది. దీంతో సేకరణ ప్రక్రియ కూడా ఆలస్యంగానే ప్రారంభమైంది. గతంలో మన విత్తనం సొంత విత్తనం కూడా లేకపోవడంతో పూర్తిగా బయట నుంచి విత్తన సేకరణ చేపట్టాల్సింది. టెండర్లు కూడా ఖరారై ఉండటంతో ప్రయివేటు సంస్థల చేత మొత్తం విత్తన సేకరణ చేపట్టాల్సి ఉంది.

కంది, ఆముదం ఇంకా లేనట్టే

జిల్లాలో వేరుశనగతోపాటు అంతర పంటగానూ, పూర్తి పంటగానూ ఇటీవలి కాలంలో కంది, ఆముదం పంటల సాగు పెరిగింది. సాధారణంగా అయితే వేరుశనగతోపాటు ఈ విత్తనాలు పంపిణీ చేస్తే రైతుకు ప్రయోజనకరంగా ఉంటుంది. కంది ధరను ఇంత వరకు ప్రభుత్వం నిర్ణయించలేదు. దీంతో పంపిణీ జాప్యం జరిగే అవకాశముంది. కేటాయింపులు మాత్రం అనంతపురం జిల్లాకు 4300 క్వింటాళ్లు జరిపారు. ఆముదం పంటకు ప్రభుత్వం సబ్సిడీతో ఇవ్వదు. బహిరంగ మార్కెట్ ప్రకారమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విత్తనాలతోపాటు పంపిణీ చేస్తే రైతులు ఒకేసారి కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. రైతుల నుంచి డిమాండ్ వస్తే అప్పుడు ఆముదం విత్తనాన్ని తెప్పిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రానాయక్ తెలిపారు.

15 నుంచి విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ : జెడిఎ

సబ్సిడీ విత్తన వేరుశెనగ కోసం రైతులు ఈ నెల 15 నుంచి రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి(జెడిఎ) బి.చంద్రనాయక్ సూచించా రు. నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న సీడ్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించి విత్తన మొలక శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన వేరుశెనగ నాణ్యతలో రాజీ పడకుండా సీడ్ ప్రాసెసింగ్ కేంద్రం అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలకు పేర్లు నమోదు చేసుకునేందుకు వెళ్లే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, మొబైల్ ఫోన్ తీసుకెళ్లాలని సూచించారు. రైతుకు ఎన్ని బస్తాల వేరుశనగ కాయలు వస్తాయో వెబ్ ల్యాండ్ ఆధారంగా తెలుస్తుందన్నారు. అందుకు సంబంధించిన మొత్తంలో రైతు వాటా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వివరించారు.

కలుషిత నీరు ఘటనలో ఒకరు మృతి

ప్రజాశక్తి-గుమ్మగట్ట

మండల పరిధిలోని బేలోడు గ్రామంలో నాలుగు రోజుల క్రితం కలుషిత నీరు తాగి ఎనిమిది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కరియమ్మ(70) అనే మహిళ గురువారం నాడు మృతి చెందారు. బేలోడు గ్రామంలో కలుషితం నీరు, ఆహారం వల్ల అస్వస్థతకు గురైన వారు ఇంకా పలు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. రాయదుర్గంలో ముగ్గురు ఉండగా నలుగురిని మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

బేలోడు బాధితులకు కలెక్టర్ పరామర్శ

అనంతపురం కలెక్టరేట్ : వాంతులు, విరేచనాలకు గురై స్థానిక అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుమ్మఘట్ట మండలం బేలోడు గ్రామస్తులను గురువారం సాయంత్రం కలెక్టర్ ఎమ్.గౌతమి పరామర్శించారు. ఏఎంసీ విభాగంలో చికిత్స పొందుతున్న గంగమ్మ, మారెక్క, లక్ష్మీదేవి, పీడియాట్రిక్ వార్డులో చికిత్స పొందుతున్న త్రిష ,నితిన్‌ల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐదుగురి ఆరోగ్యం నిలకడగా ఉందని డీఎంహెచ్ఓ వీరబ్బాయి, డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్‌లు కలెక్టర్‌కు తెలిపారు. బాధితులను నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని, పూర్తిగా కోలుకునేంత వరకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బోలోడు బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్ ఎమ్.గౌతమి

జిల్లా రహదారులపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎమ్.గౌతమి



ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో రహదారులపై ప్రత్యేక దృష్టితీసుకుని అన్ని విధాలా వాహనరాకపోకకు సౌకర్యవంతండా ఉండేలా వాటిని తీర్చిదిద్దాలని కలెక్టర్ ఎమ్.గౌతమి అధికారులను అదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌లో రహదారుల నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణాలతో పాటు ప్రధాన కూడళ్ల వంటి అవకాశం ఉన్న ప్రదేశాల్లో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు. ఒక శాఖకు సంబంధించిన రోడ్లపై మరో శాఖ తవ్వకాలు చేపట్టినప్పుడు త్వరితగతిన మరమ్మతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, జాతీయ రహదారుల అథారిటీ అధికారులు పాల్గొన్నారు.



విత్తనకాయలను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

ఎరువుల కోసం ఆందోళన వద్దు

మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య

ప్రజాశక్తి-ఉరవకొండ

ఎరువుల కోసం రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరమైన మేరకు ఎరువులను అందుబాటులో ఉంచి సరఫరా చేస్తామని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య తెలిపారు. గురువారం విడపనకల్ సహకార సంఘం సొసైటీ ఛైర్మన్ శ్రీరాములు, సొసైటీ సిబ్బందితో కలిసి పాల్తూరు ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడపనకల్ సొసైటీ ఇన్‌ఛార్జి సిఇఓ ఎర్రిస్వామి పూర్తి బాధ్యతలు తీసుకుని ఈపాస్ మిషన్ అప్డేట్ చేయించుకుని రైతులతో వేలిముద్రలు తీసుకుని ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. సకాలంలో రైతులకు ఎరువులు పంపిణీ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం పాల్తూరు ఎరువుల గోడౌన్‌లో 24 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. కావాల్సిన రైతులు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్‌మేన్ ఈశ్వరయ్య, రైతు భరోసా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-గార్లదిన్నె

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని వీహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు పుల్లన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016 వికలాంగుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, శారీరక వికలాంగులకు రోస్టర్ పాయింట్ టాప్‌టెన్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రుణపరిమితి పెంచి రెన్యువల్ చేయాలి

ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగరాజు

ప్రజాశక్తి-శింగనమల

అసలు, వడ్డీ కట్టించుకోకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు పెంచి రెన్యువల్ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల పరిధిలోని తరిమెల గ్రామంలో ఉన్న అనంత గ్రామీణ బ్యాంకు ముందు ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో చోటు చేసుకున్న అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు పూర్తిస్థాయిలో పంటలు నష్టపోయారన్నారు. దీంతో అప్పులపాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పంట బీమాగానీ, ప్రభుత్వం నుంచి నష్టపరిహారంగానీ అందలేదన్నారు. ఈనేపథ్యంలో అసలు, వడ్డీ కట్టి పంట రుణాలు రెన్యువల్ చేయాలంటే రైతులకు చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. కావున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెంచి రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకుల వద్ద తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని, అడంగల్ లేకుండా 1బి ఆధారంగా రుణాలు రెన్యువల్ చేయాలని, రుణమాఫీ కింద మూడవ విడత మహిళలకు ఆసరా పథకం ద్వారా వేసిన డబ్బులు మహిళల ఖాతాలోకి జమ చేయాలని, జామీదారుడు వ్యవస్థ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ యాదవ్, గంపమల్లయ్య, సూర్యప్రకాష్, గిరి, మేకల పెద్దన్న, కొండారెడ్డి, ఆంజనేయులు, జయరాముడు, శ్రీనివాసులు, ఆవుల రామాంజనేయులు, సుంకన్న, వరలక్ష్మి, నాగరాజు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : ఎలాంటి అసలు, వడ్డీ కట్టించుకోకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెంచి రైతు రుణాలు రెన్యువల్ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు మేనేజర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అసలు, వడ్డీ కట్టించుకోకుండా రుణాలు రెన్యువల్ చేసేందుకు బ్యాంకు సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు నాగమ్మ, నల్లప్ప, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న ఎపి రైతుసంఘం నాయకులు

రెజ్లర్ల న్యాయ పోరాటానికి మద్దతివ్వాలి

ప్రజాశక్తి-తాడిపత్రి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న రెజ్లర్ల న్యాయ పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఎపి రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజరామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామమూర్తి పిలుపునిచ్చారు. రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం తాడిపత్రిలోని అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం తరపున ఒలింపిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించినప్పుడు వారిని చూసి గర్వపడ్డామన్నారు. అలాంటి వారు వేధింపులకు గురైనప్పుడు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పగలు, రాత్రి అక్కడే అక్కడే పడుకుని క్రీడాకారులు నిరసనలు తెలుపుతుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వెంటనే క్రీడాకారులను వేధించిన భారతీయ రెజ్లర్ల రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ప్రజా కళామండలి పిఎం విజయ్, జిల్లా సెక్రటరీ ప్రగతిశీల, కార్మిక సమైక్య బిసి రామప్ప, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఉమాగౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి వెంకట్, ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ కార్యదర్శి టి.రవికుమార్, రామాంజి, సాదక్‌వలి, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో చేపట్టిన వేసవి శిక్షణ కార్యక్రమాలు గురవారం నాటిని నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ విద్యార్థులతో సరదాగా గడిపి పలు కార్యక్రమాలో ప్రోత్సహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సూర్య నమస్కారాలు, 9 నుంచి 10 గంటల వరకు కథలు చెప్పడం, 10 నిమిషాలు విరామం. 10:10 నుంచి 11 వరకు డాన్స్, 11 నుంచి 12 వరకు పుస్తక సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథాలయ అధికారిణి వి.సుబ్బరత్నమ్మ, గ్రంథాలయ సిబ్బంది, ఇంతియాజ్, కావేరి, హేమమ్మలిని, మల్లికార్జున, ఉజ్జినేశ్వరి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వేసవి శిబిరంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలో ప్రణాళి కాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని 6వ డివిజన్‌లో కార్పొరేటర్ సుజాతతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉందని, కానీ తాము అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎలా చేరువ అవుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడపకూ వెళ్తున్నామన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.20లక్షలతోపాటు ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా రోడ్లు, డ్రెయినేజీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, ఆర్టీసీ రీజినల్ ఛైర్‌పర్సన్ మంజుల, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, బీసీ జోనల్ అధ్యక్షుడు బీసీ రమేష్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సైఫుల్లా బేగ్, మదన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆలుమూరు శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ముందస్తు అడ్మిషన్లపై చర్యకు డిమాండ్

ప్రజాశక్తి-గుత్తి

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించడంతోపాటు ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పలు ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మండల కార్యదర్శి గౌతం నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పలు కళాశాలలు, పాఠశాలలు సెలవుల్లో తరగతులు నిర్వహించడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్నారన్నారు. ఆయా కళాశాలలు, పాఠశాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి, కృష్ణ, పెదబాబు, జిలాన్‌బాషా పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

గిరిజనుడిపై అక్రమ కేసు బనాయించారని ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న పామ్లానాయక్ కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-గుత్తి

పెయింటింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించే గిరిజనుడిపై సెబ్ అధికారులు అక్రమంగా పీడీ యాక్ట్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు గురువారం గుత్తిలోని సెబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం మిద్దెతండాకు చెందిన పామ్లానాయక్ గతంలో నాటుసారా విక్రయించేవాడు. దీంతో నాలుగు కేసులు నమోదయ్యాయి. అయితే 8 నెలల క్రితం నాటుసారా అమ్మడాన్ని వదిలేసి పెయింటింగ్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఈనేపథ్యంలో సెబ్ అధికారులు నాలుగు రోజుల క్రితం పెయింటింగ్ పనిచేస్తున్న పామ్లానాయక్ వద్దకు అరెస్టు చేయడంతోపాటు పీడీ యాక్ట్ నమోదు చేశారు. విషయం తెలుసుకున్న పామ్లానాయక్ భార్య, పిల్లలు, బంధువులు సెబ్‌స్టేషన్ ప్రధాన గేటును మూసివేసి 44వ జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సెబ్ సీఐ అడిగిన రూ.50 వేలు ఇవ్వకపోవడంతోనే తన భర్తపై అక్రమంగా కేసు నమోదు చేశారని భార్య ఆరోపించింది. అంతేగాకుండా నాటుసారాతో పోలిన నాసిరకం మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్న ప్రభుత్వంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని బంధువులు డిమాండ్ చేశారు. వెంటనే పామ్లానాయక్‌పై పీడీ యాక్ట్ ఎత్తివేయాలన్నారు. సమాచారం తెలుసుకున్న సివిల్ సీఐ ఎం.వెంకటరామిరెడ్డి, ఎస్ఐలు ఆర్.శ్రీనివాసులు, బి.రామకృష్ణారెడ్డి ఆందోళనకారుల వద్దకు చేరుకుని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



వేరుశనగ నాణ్యతను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కారాలయంలో ఎంపిపి సుబ్బార హేమలత అధ్యక్షతన వ్యవసాయ శాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వరప్రసాద్ ఈక్రాప్, పిఎం కిసాన్, ఎరువులు, విత్తనాలు, సున్నా వడ్డీ, వాతా వరణ బీమా తదితర పథకాలపనై వివరించారు. ముఖ్యంగా రైతులం దరూ తప్పనిసరి గా పిఎం కిసాన్ కోసం ఇకెవైసి చేయించుకోవాలన్నారు. కాగా మొక్కజొన్న పంట కు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ ఖరీఫ్‌లో రైతులు ఎవరైనా ఆముదం పంట వేసుకోవాలని సూచించా రు. అనంతరం వ్యవసాయ గోడౌన్‌కు చేరుకున్న విత్తన వేరుశనగ కాయలను పరిశీలించారు. విత్తన నాణ్యత సంతృప్తికంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుబ్బర హేమలత, వైస్ ఎంపిపి నీలిమ, విజయ్, గ్రామ సర్పంచి వరలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి వేంకటేశ్వర ప్రసాద్, మండల ఉద్యాన అధికారి చందన, ఎఇఒ సుజిత, రైతులు, ఆర్‌బికె సిబ్బంది భాగ్యలక్ష్మి, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై విహరించిన నారసింహుడు



అశ్వవాహనంపై ఊరేగుతున్న లక్ష్మీనరసింహస్వామి

ప్రజాశక్తి-ఉరవకొండ

బ్రహోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పెన్నోబిలంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి గురువారం అశ్వవాహనంపై విహరించారు. ఈ కార్యక్రమంలో ఒఇఒ విజయ్‌కుమార్, అంగదాల నారాయణస్వామి కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు ద్వారకానాథ్‌స్వామి, బాలాజీ స్వామి, సిబ్బంది దీపక్, నరసింహులు, నాగేంద్ర, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.కాగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా సన్మానించారు. తర్వాత నూతన రథం నిర్మాణానికి సంబంధించి ఎస్టిమేట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ విజయ్‌కుమార్, నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని దుర్గం గ్రామంలో అహోబిల లక్ష్మీనరసింహస్వామి నూతన ఆలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. లక్ష్మీనరసింహ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.57 లక్షలతో ఆలయాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీమంత్రి సాకే శైలజనాథ్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ, వైసిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చాములూరు రాజగోపాల్, నాయకులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, రామాంజనేయులు, మిద్దె కుళ్లాయప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.



తాడిపత్రిలో ఎపి రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డికి నోటీసులు అందజేస్తున్న పోలీసులు, నార్పల, ఉరవకొండలో నాయకులకు నోటీసులు అందజేస్తున్న దృశ్యం

సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ఎపి రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి - నాయకులకు ముందస్తు నోటీసులు

ప్రజాశక్తి తాడిపత్రి

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని ఎపి రైతుసంఘం నాయకులు రాజారామిరెడ్డి డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల పంటలకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న సిఎం కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అన్ని రైతుసంఘం నాయకులు, సిపిఎం అనుబంధ సంఘం నాయకులు రాజరామిరెడ్డికి ముందస్తుగా పట్టణ పోలీసులు 149 నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా రాజారాంరెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కరించలేని ప్రభుత్వం నోటీసులు ఇచ్చి ఉద్యమాలను అణచివేయాలని చూడటం బాధాకరమన్నార. రైతు సంఘాల పోరాట విషయంలో ఢిల్లీ రైతాంగ పోరాటాన్ని చూసుకుని ప్రభుత్వం మేల్కోవాలని, లేనిపక్షంలో రైతులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు రూ.50వేలు, వాణిజ్య పంటలకు రూ.75వేలు, ఉద్యాన పంటలకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే తడిసి రంగు మారిన ధాన్యాన్ని, పసుపు, మొక్కజొన్న, జొన్న, సెనగ వంటి పంటలను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

ఉరవకొండ : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సిఎం కార్యాలయం కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులకు గురువారం ముందస్తుగా నోటీసులు ఇచ్చారు. వజ్రకరూరు సిపిఎం మండల కన్వీనర్ విరుపాక్షి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తికి నోటీసులిచ్చి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నార్పల : సిఎం కార్యాలయ ముట్టడికి వెళ్లకూడదని రైతుసంఘం నాయకులను పోలీసులు గురువారం నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేశారు. ఇందులో భాగంగా ఎపి రైతుసంఘం మండలం కార్యదర్శి మారుతీప్రసాద్‌కు నోటీసులు ఇచ్చారు.

తాగునీటి సమస్యపై అలసత్వం వద్దు

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారంపై అలసత్వం వహించవద్దని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందికి సూచించారు. పది రోజులుగా పట్టణంలో తాగునీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో గురువారం స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా తాగునీటి సరఫరాకు కలుగుతున్న ఆటంకాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చశారు. వెంటనే అధికారులు నిర్లక్ష్యం వీడి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జలజీవన్ మిషన్, పిఎబిఆర్ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం, నింబగల్లు ఎస్ఎస్ ట్యాంక్ తదితర ప్రాజెక్టుల పనితీరుపై చర్చించారు. ఇదే సమయంలో నీటి పంపింగ్‌లో జరుగుతున్న అంతరాయానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రమ్మ, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, ఎఇ ఫామిదా, జెటిఒ ద్రాక్షాయిని, ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేసులు, జలజీవన్ సూపర్‌వైజర్ పరమేష్, పిఎబిఆర్ వాటర్ పంపింగ్ సూపర్‌వైజర్ బాబునాయక్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, మాజీ ఎంపిపి ఎర్రిస్వామి, మండల కో అప్షన్ సభ్యుడు పామిడి సలీం, వర్క్ ఇన్స్‌పెక్టర్ కుళ్లాయప్ప, కాంట్రాక్టర్ మహానందిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యలు ఏకరువు



కుందుర్పిలో అధికారులను నిలదీస్తున్న

ప్రజాశక్తి-కుందుర్పి

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిపి కమలమ్మ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ సమావేశంలో సభ్యులు సమస్యలు ఏకరువు పెట్టారు. ముఖ్యంగా కొందరు సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో శ్మశానవాటికకు స్థలం చూపకపోవడం బాధాకరమన్నారు. ఓ సభ్యుడు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శ్మశానవాటికకు స్థలం చూపాలని డిమాండ్ చేశారు. పది గ్రామ పంచాయతీల్లో 20 రోజులకు ఓ సారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, ప్రభుత్వ భవన నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయనిధ్వజమెత్తారు. నిజవల్లి, కరిగానపల్లె పంచాయతీల్లో అక్రమ కనెక్షన్ల కారణంగా ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారని జడ్పిటిసి రాధాస్వామి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణలు ప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రికి వెళ్తే కళ్యాణదుర్గానికి పంపిస్తున్నారని పేర్కొన్నారు. 13 పంచాయతీల్లో విఆర్‌ఓలు, ఆర్ఐ లేకపోవడంతో ప్రజల రెవెన్యూ సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అధికారులను కోరారు. కాగా ఈ సమావేశానికి కొందరు మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడం, కొందరు సభ్యులు మధ్యలోనే వెళ్లిపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. సమావేశంలో ఎంపిడిఓ నారాయణస్వామి, తహశీల్దార్ విజయకుమారి, డాక్టర్ అనూషదేవి, వైస్ ఎంపిపి శ్రీలక్ష్మీఅజయ్‌బాబు, బిజి.సోమనాథ్, కో ఆప్షన్ మెంబర్ మూజువుల, మండలంలోని సర్పంచిలు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జి.విశాలాక్షి అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం రాయితీపై ఇచ్చే వేరుశెనగ విత్తనాలు ఎకరాకు 4 బస్తాలు ఇవ్వాలని సర్పంచి కె.రమేష్‌నాయుడు, ఎంపిటిసి చిన్న వీరన్నగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చిట్రా శ్రీనివాసులు, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, వైస్‌ఎంపిపిలు ఎస్.తిరుపాలమ్మ, నాగేశ్వరమ్మ, ఇఒఆర్‌డి శివాజీరెడ్డి, ఎఒ ముస్తాక్‌అహ్మద్, ట్రాన్స్‌కో ఎఇ ఎం.శ్రీకుమార్, ఆర్‌బబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ ఎఇలు మంజునాథ్, దివ్య ప్రకాష్, ఎపిఎం మల్లికార్జున, ఎపిఒ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండలాధ్యక్షులు రామ్మూర్తిరెడ్డి, జడ్పిటిసి రమాదేవి ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయా శాఖల అధికారులు వారికి సంబంధించి వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి రమాదేవి మాట్లాడుతూ మండల పరిధిలోని చీమలవాగుపల్లి, నర్సాపురం గ్రామాలకు చెందిన లక్ష్మీదేవి, శకుంతల అనారోగ్యం పాలయ్యారన్నారు. వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ప్రభుత్వ డాక్టర్ కళ్యాణకుమార్‌కు సూచించారు. అలాగే జగనన్న ఇళ్లు, నవరత్నాలు, డ్రిప్పు పరికరాలు తదితర వాటిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామకృష్ణ, తహశీల్దార్ షర్మిల, ఉద్యానవన అధికారిణి ఉమాదేవి, ఎంఇఒ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ, విజయకుమారి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

గార్లదిన్నె : మండల పరిధిలోని కల్లూరు రైల్వేస్టేషన్ పరిధిలో 238/2 వద్ద పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతిచెందాడు. గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు రైల్వే ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

పిడుగుపాటుకు ఆవు మృతి



మృతిచెందిన ఆవు

గుమ్మఘట్ట: మండల పరిధిలోని తాళ్లకెర గ్రామంలో గురువారం సాయంత్రం పిడుగు పడి ఆవు మృతి చెందినట్లు రైతు నిక్కర్ ఓబయ్య తెలిపారు. ఈయన మాట్లాడుతూ పొలం పనులు ముగించుకుని ఇంటికి బయల్దేరుతున్న సమయంలో వర్షం కురవడంతో ఆవును ఓ చెట్టుకు కట్టి వేసి తాను మరో చెట్టు కింద తలదాచుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో పిడుగు పడడంతో దాదాపు రూ. 50 వేల విలువ చేసే ఆవు మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరాడు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

గుత్తి : మండలంలోని వన్నెదొడ్డి గ్రామ మలుపు వద్ద 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాదులోని మియాపూర్‌కు చెందిన వెంకటరెడ్డి, సురేష్, నార్సింగ్‌కు చెందిన వెంకటేష్, కాచిగూడకు చెందిన ప్రదీప్, రోహిత్, ఒంగోలుకు చెందిన వసంత్‌లు కారులో అనంతపురంలోని ఓ వివాహానికి వెళ్లారు. వివాహ అనంతరం స్వగ్రామానికి బయలుదేరగా వన్నెదొడ్డి మలుపు వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన లారీ ఢీకొంది. దీంతో ఆరుగురూ గాయపడ్డారు. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్య కోసం గాయపడ్డ వారిని కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేడు నగరూరులో ప్రజాభిప్రాయ సేకరణ

యాడికి : మండల పరిధిలోని నగరూరు గ్రామంలో శుక్రవారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా ప్రాంతీయ కార్యాలయ ఇంజినీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే నంబర్ 505-ఎ, 505-బిలో డోలమైట్, స్టీటైట్ మైను ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు.

మొక్కజొన్న కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేసుకోండి

పుట్లూరు : మండలంలో రబీ సీజన్‌లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు అమ్ముకునేందుకు ఆయా ఆర్‌బికెల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ కాత్యాయని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా మద్దతు ధర రూ.1,962తో మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కావున రైతులు ఈనెల 12వతేదీ లోగా రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నార్పల : మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం-4లో మండలంలోని అన్ని రైతుభరోసా సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి ముస్తఫా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్-2023కు సంబంధించి సబ్సిడీ వేరుశనగ పంపిణీకి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈనెల15 నుంచి రైతు భరోసా కేంద్రాల్లో వేరుశనగ పంపిణీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే మొక్కజొన్న రైతులు మద్దతు ధర రూ.1962కు విక్రయించడానికి రేపటిలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం : సిడిపిఒ

శింగనమల : శింనమల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ ఉమా శంకరమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ ఆధార్, రేషన్ కార్డు, ఉద్యోగ అర్హత పత్రం, మార్కుల మెమోలను శింగనమల సిడిపిఒ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని కోరారు.

శ్రీవారికి అశ్వ వాహనోత్సవం



అశ్వ వాహనంపై ఊరేగుతున్న ప్రసన్న వెంకటరమణ స్వామి

రాయదుర్గం: పట్టణంలో వెలసిన ప్రసన్న వెంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి అశ్వ వాహనోత్సవ సేవ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి దంపతులు హాజరయ్యారు. కార్యక్రమంలో తాలూకా రెడ్డి, నాయీ బ్రాహ్మణ, ఆరే కటిక, రజక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రెజ్లర్లకు అండగా నిలవడం అందరి బాధ్యత

ఉరవకొండ : లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనిసిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, నాగరాజు, రాష్ట్ర గిరిజన సమాఖ్య అధ్యక్షులు రామాంజనేయులు, ఉరవకొండ తాలూకా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

డిఆర్ఒ గాయత్రిదేవికి టిడిపి నేతల వినతి



డిఆర్ఒ గాయత్రిదేవికి వినతిపత్రం సమర్పిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమా మహేశ్వరనాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్‌చౌదరి డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం టిడిపి ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ శాఖ అధికారి బి.గాయత్రిదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలున్నప్పటికీ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల గోడు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. వేరుశనగ, టమోటా, మొక్కజొన్న, మామిడి, పంటలన్నీ నష్టపోయి రైతులు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. రైతులకు ఇంట నష్టం జరిగినా ఒక్క ప్రజాప్రతినిధి కూడా రైతులను పరామర్శించింది లేదన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పగా చెప్పుకోవడమే తప్ప వైసిపి ప్రభుత్వంలో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఉమ్మడి జిల్లాకు ఏకైక మంత్రిగా ఉన్న ఉషశ్రీచరణ్ ఇంత వరకు ఏ ఒక్క రైతునూ పరామర్శించిన పాపానపోలేదన్నారు. రైతు కోసం ఎక్కడి దాకా అయినా వెళ్లి పోరాటం చేసేందుకు టిడిపి సిద్ధంగా ఉందన్నారు. అధికారులు మీరైనా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, బపి గాండ్ల సాధికారిత సమితి కన్వీనర్ చిత్రచేడు విశాలాక్షి, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్.నాగరాజు, రాష్ట్ర రైతు విభాగం కార్యనిర్వాహక కార్యదర్సి రాయల్ రఘు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఆవుల క్రిష్నయ్య, ప్రధాన కార్యదర్శి నరసింహులు, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్యప్ప, బ్రహ్మసముద్రం కన్వీనర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పుష్కరజలంతో బాబాకు అభిషేకం



సాయిబాబాకు అభిషేకం చేస్తున్న సాయికుమార్

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని వేమన టెలిఫోన్ భవన్ వద్ద ఉన్న షిరిడీ సాయిబాబా ఆలయంలో సాయి సంస్థ ఆధ్వర్యంలో గంగా పుష్కరాల నుంచి తీసుకొచ్చిన జలంతో గురువారం అభిషేకం చేశారు. సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5 నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శ్రీరాములు, దేవేంద్ర, కోదండ రామ భక్తబృందం, సాయి సంస్థ సభ్యులు సభ్యులు, రాఘవేంద్ర, నారాయణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్ జన్మదినం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కోసం పంచిపెట్టారు. విప్ కాపు రామచంద్రారెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి, కోగటం విజయభాస్కర్, శింగనమల టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణి, ప్రముఖులు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

నాగేష్‌కు డాక్టరేట్ ప్రదానం



ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం కోనాపురం గ్రామానికి చెందిన సవారి నాగమ్మ, సవారి కొండప్ప కుమారుడు ఎ.నాగేష్‌కు శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం పిహెచ్‌డి డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. నాగేష్ సోషియాలజీ విభాగాధిపతి సీనియర్ ఆచార్యులు జి.వెంకట రమణ పర్యవేక్షణలో 'ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ ద్వారా షెడ్యూల్ తెగ విద్యార్థుల సాదికారత' అనే అంశంపై అనంతపురం జిల్లా నేపథ్యంగా పరిశోధన చేసినందుకు పిహెచ్‌డి పొందాడు. తమ గ్రామస్తుడికి పిహెచ్‌డి రావడం పట్ల గ్రామస్తులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

సబ్సిడీ వేరుశనగ కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని రైతులు వేరుశనగ విత్తనకాయల కోసం ఈనెల 15వ తేదీ నుంచి ఆయా ఆర్‌బికెల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ కాత్యాయిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 300 క్వింటాళ్ల వేరుశనగ (కె-6 రకం) విత్తన కాయలు కేటాయించినట్లు తెలిపారు. కాయలు కావాల్సిన రైతులు ఆర్‌బికెల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

ఉరవకొండ : వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో వెలసిన గద్దెగ లింగేశ్వర తుప్పద మళ మల్లేశ్వరస్వామి ఆలయంలో గురువారం విగ్నేశ్వర, సుబ్రమణ్యేశ్వర స్వామి, శిరిడీ సాయిబాబా, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్వామివారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొనకొండ్ల, షేక్షానుపల్లి, గూళ్యపాళ్యం, గుంతకల్లు గ్రామాలకు చెందిన అల్యాల గోత్ర గోరవ వంశీయులు, బెల్డోన్ రమానాథ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాశీ నుంచి తెప్పించిన శివలింగాలను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటరెడ్డి, రాచానగౌడ్, ఉస్మాన్, గోవిందు, సంజప్ప, తేజేశ్వర్‌రెడ్డి, కిష్ట, బెల్డోన్ రామిరెడ్డి, పెద్ద మల్లయ్య, శంకరయ్య, మల్లికార్జున, మల్లప్ప, పరిషప్ప, రామాంజనేయులు, దానయ్య, గుళ్యపాళ్యం మల్లికార్జున, పూజారి బండయ్య, తదితరులు పాల్గొన్నారు.